**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
తేది: 25 ఫిబ్రవరి, 2018.

## ఆక్వా జోన్లు ఏర్పాటు చేసే జి.వో.8ని రద్దు చేయాలి. కాలుష్యాన్ని నివారించాలి.

ఉభయ గోదావరి జిల్లాల్లో అధికంగానూ, అలాగే ఇతర కోస్తా జిల్లాల్లో యధేచ్ఛగా అక్రమ రొయ్యల చెరువులు త్రవ్వుతుంటే వాటిని అడ్డుకోకుండా ఆక్వా జోన్‌ల ఏర్పాటుకు జి.వో. జారీ చేయడం సరిగాదు. చట్ట విరుద్ధంగా ఏర్పాటైన కాలుష్య కారక రొయ్యల చెరువులను ధ్వంసం చేయాలని, కొత్తగా రొయ్యల చెరువులను త్రవ్వనివ్వరాదని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. జి.వో.8ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

కోస్తా జిల్లాల్లో అక్రమ ఆక్వా చెరువుల మూలంగా వేలాది గ్రామాల్లో కాలుష్యం విపరీతంగా పెరిగి ప్రజలు త్రాగడానికి మంచినీరు కూడా లేకుండా పోయింది. ఆక్వా చెరువులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చేసిన "కోస్టల్ ఆక్వా కల్చర్ అథారిటీ చట్టం", రూల్సు అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేసిన "జి.వో.నెం.7, 15, 48ల" లోని నిబంధనలను ఖాతరు చేయకుండా చెరువులు త్రవ్వేస్తున్నారు. అక్రమార్కులపై ప్రజా ప్రతినిధుల అండ ఉండడంతో అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. ఈ నేపథ్యంలో రిటైర్డ్ హైకోర్టు జడ్జి జస్టిస్ ధర్మారావు వ్రాసిన లేఖను ఉమ్మడి హైకోర్టు సూమోటో పిటిషన్‌గా స్వీకరించి విచారణ చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వమే యూనివర్శిటీ ప్రొఫెసర్లతో నియమించిన నిపుణుల కమిటీ రొయ్యల సాగును ఆరు నుండి ఎనిమిది నెలల పాటు పూర్తిగా నిలిపివేయాలని సిఫార్సు చేసింది. ఇంత జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా జోన్‌ల పేరిట జి.వో.8ని 23 ఫిబ్రవరి జారీ చేయడం సబబు కాదు. ఇప్పటికైనా కోస్తా జిల్లాల్లో అక్రమ ఆక్వా చెరువుల త్రవ్వకాన్ని అడ్డుకోవాలని అధికారులకు, పోలీసులకు స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి